రాగం: హంసానంది

తాళం: ఆది

ఎవ్వరిభాగ్యం బెట్టున్నదో
దవ్వు చేరువకు తానే గురుతు

1. పరమ మంగళము భగవన్నామము
సురలకు నరులకు శుభకరము
యిరువుగ నెరిగిన ఎదుటనె వున్నది
వరుసల మరచినవారికి మాయ

2. చేతినిధానము శ్రీవేంకటపతి
యేతల జూచిన నిందరికి
నీతియు నిదియే నిజసేవకులకు
పాతకులకు నది భవసాగరము